ఎన్నికల అధికారులకు శిక్షణ

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

వైరా టౌన్, అక్టోబర్ 30: వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైరా నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సహాయ అధికారులకు సోమవారం శిక్షణాతరగతులు జరిగాయి. కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏసీపీ రెహమాన్ పాల్గొన్నారు.

కోట మైసమ్మ జాతర ఆదాయం లెక్కింపు

కారేపల్లి, అక్టోబర్ 30: మండలంలోని ఉసిరికాయలపల్లిలో ఇటీవల వారం రోజులపాటు కోట మైసమ్మ జాతర జరిగింది. హుండీ కానుకలను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం లెక్కించారు. హుండీ కానుకల ద్వారా రూ.26,16,145, టికెట్ల ద్వారా రూ.4,81,280, దుకాణాల ద్వారా రూ.3,08,200, ఎగ్జిబిషన్ ద్వారా రూ.1.50 లక్షలు, చీరల వేలం పాట ద్వారా రూ.17,770, వాహన పూజల ద్వారా రూ.61,000 ఆదాయం వచ్చినట్లు దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు తెలిపారు. గత ఏడాదికంటే ఈసారి రూ.24వేలు తక్కువ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. సిబ్బంది శ్రీనావాసాచార్యులు, సమత, వెంకటేశ్వరరావు, గణితి నారాయణ, సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరు నుంచి సాగర్ జలాల విడుదల

కూసుమంచి, అక్టోబర్ 30: జిల్లాలో సాగర్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించేందుకు అధికారులు పాలేరు జలాశయం నుంచి సోమవారం నీటిని విడుదల చేశారు. జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగు నీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు ఇటీవల గోదావరి జలాలను బయ్యన్నవాగు ద్వారా పాలేరుకు మళ్లించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆ జలాలు పాలేరుకు చేరుకోవడంతో సోమవారం వారు వాటిని విడుదల చేశారు. బయ్యన్న వాగు ద్వారా 1,200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. పాలేరు నుంచి 1,500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. వారం రోజులపాటు పాలేరుకు గోదావరి జలాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇప్పటికే ఉన్న సాగర్ జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా, పాలేరు పూర్తిస్థాయి నీటి మట్టం 23 అడుగులు కాగా ప్రస్తుతం 18 అడుగుల వద్ద ఉంది. ఇందులో మిషన్ భగీరథకు 125 క్యూసెక్కులను వదులుతున్నారు.

చెక్‌పోస్టుల వద్ద వాహనా తనిఖీ

కూసుమంచి, అక్టోబర్ 30: ఎన్నికల సందర్భంగా పాలేరు నియోజవకర్గంలోని నాలుగు చెక్ పోస్టుల్లో ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం సమీపంలోని సూర్యాపేట – ఖమ్మం రహదారిపై టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధుల్లో ఉన్న పోలీసులకు పలు సూచనలు చేశారు. తనిఖీ చేశాకే వాహనాలను అనుమతించాలని సూచించారు. సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు మార్కెట్‌కు 11వేల పత్తి బస్తాల రాక

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 30: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం కొత్త పత్తి ధర క్వింటాకు రూ.7,100 పలికింది. గడిచిన పక్షం రోజుల నుంచి వానకాలం సీజన్ పంటను రైతులు మార్కెట్‌కు తెస్తున్నారు. సోమవారం ఉదయం వివిధ జిల్లాల నుంచి రైతులు 11,395 బస్తాలను పత్తియార్డుకు తీసుకొచ్చారు. అనంతరం జరిగిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో వ్యాపారులు పోటీపడి బిడ్ చేయడంతో కొత్త పత్తి పంటకు క్వింటాకు రూ.7,100 ధర పలికింది. మధ్య ధర రూ.7 వేలు, కనిష్ట ధర రూ.4,600గా నమోదైంది. పాత పంటకు గరిష్ట ధర రూ.6,800, కనిష్ట ధర రూ.4,600 చొప్పున నిర్ణయించి ఖరీదుదారులు పంటను కొనుగోలు చేశారు. మరి కొద్ది రోజుల్లోనే భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ తరుణంలో సీసీఐ కంటే ప్రైవేట్ మార్కెట్లోనే అధిక ధర పలుకుతుండడంతో ఈ సంవత్సరం కూడా సీసీఐ కేంద్రాలు ప్రారంభం కాకపోవచ్చని వ్యాపారులు చెబుతున్నారు. పత్తికి అధిక ధర పలుకుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తిరుమలాయపాలెంలో నేడు కందాళ పర్యటన

కూసుమంచి, అక్టోబర్ 30: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో మంగళవారం పర్యటిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ బోడా మంగీలాల్, పీఏసీఎస్ అధ్యక్షుడు చావా వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు కొక్కిరేణి, 9 గంటలకు జగన్నాథపురం, 10 గంటలకు ఎర్రగడ్డ, 11 గంటలకు గోపాలపురం, మధ్యాహ్నం 12 గంటలకు తాళ్లచెరువు, సాయత్రం 5 గంటలకు ఏలువారిగూడెం, 6 గంటలకు బీరోలు, 7 గంటలకు బంధంపల్లి గ్రామాల్లో పర్యటిస్తారని వివరించారు.

కారేపల్లి: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్

కారేపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మదన్‌లాల్‌ను గెలిపించాలని

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

కొణిజర్ల: సింగరాయపాలెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరా రూరల్: బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కొణిజర్ల, అక్టోబర్ 30: బీఆర్ఎస్ వైరా అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. పోట్ల శ్రీనివాసరావు, మంకెన శివ, వడ్లమూడి శివ, మట్టా బాబు, సురభి దేవేందరావు, పర్సా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, అక్టోబర్ 30: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. మాణిక్యారం గ్రామంలో కొన్ని కుటుంబాల వారు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు–నాయకులు వాంకుడోత్ జగన్, పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 30: మండలంలోని దాచాపురం గ్రామంలో సొసైటీ డైరెక్టర్ అయిలూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. గూడూరు రామిశేషిరెడ్డి, ముక్కర పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, వేల్పుల వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. సిరిపురం, విప్పలమడక గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాలను పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు నిర్వహించారు.

నివాళులర్పించిన మదన్‌లాల్

కొణిజర్ల, అక్టోబర్ 30: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెల్లంకొండ అశ్వద్ధనారాయణ అనారోగ్యంతో మృతిచెందారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ సందర్శించి నివాళి అర్పించారు. పెద్దగోపతి గ్రామస్తుడు తడికమల్ల జయరాజు, మేకాలకుంటకు చెందిన భూక్యా నాగ్య ఇటీవల మృతిచెందారు. వారి ఇళ్లకు మదన్‌లాల్ వెళ్లారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు వై.చిరంజీవి, నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, పోట్ల శ్రీనివాసరావు, పోట్ల కవిత, పాముల వెంకటేశ్వర్లు, చల్లా మోహన్‌రావు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 30: మండలంలోని కొండకొడిమ గ్రామంలో వాకదాని లక్ష్మయ్య చిత్రపటానికి మదన్‌లాల్ పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, నాయకులు కొత్తా వెంకటేశ్వర్లు, వనమా వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి దేవరాజు, మాదినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైరా మండలం తాటిపూడి గ్రామంలో బండి రంగయ్య చిత్రపటానికి మదన్‌లాల్ పూలమాల వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ భద్రయ్య, రామారావు, కాపా మురళీకృష్ణ, రామకృష్ణ, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు పార్టీలు సహకరించాలి : కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, అక్టోబర్ 30: ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నూతన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నేపథ్యంలో చేసే ప్రతి ఖర్చు వివరాలను నమోదు చేయాలని సూచించారు. నామినేషన్ నమోదైన నాటి నుంచి పోలింగ్ తేదీ అయిన నవంబర్ 30 వరకు అయిన ఖర్చుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్చుల వివరాల్లో, అభ్యర్థుల వద్ద ఉన్న ఖర్చుల వివరాల్లో తేడాలు ఉండకూడదని అన్నారు. ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాల కోసం తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోసం అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరవాలన్నారు. నవంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని, 13న స్క్రూట్నీ, 15న ఉపసంహరణల ప్రక్రియలు ఉంటాయని వివరించారు. జిల్లా అధికారులు మధుసూదన్‌నాయక్, విజయకుమారి, గౌస్, రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పసునూరి శ్రీనివాస్, విద్యాసాగర్, ప్రకాశ్, సాంబశివరావు, జీ.కృష్ణ, కే.కరుణాకర్ పాల్గొన్నారు.

'4న న్యాయవాదుల సమ్మేళనం'

ఖమ్మం లీగల్, అక్టోబర్ 30: నవంబర్ 4న హైదరాబాద్ జలవిహార్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఖమ్మం జిల్లా న్యాయవాదులు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర న్యాయవాదులు కోరారు. ఈ మేరకు ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. 4న జరిగే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మంత్రి కేటీఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, కాలేరు వెంకటేశ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. లీగల్ సెల్ బాధ్యులు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, సుదర్శన్, ముక్తేశ్వరరావు, చందు, రెంటాల ఆనంద్, రామ్మూర్తి, దుర్గ, మణిమాల, సీహెచ్ వెంకటేశ్వర్లు, లింగయ్య, సందీప్ పాల్గొన్నారు.

కుమ్రం భీమ్‌కు నివాళి

కారేపల్లి, అక్టోబర్ 30: ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం కుమ్రం భీమ్ వర్ధంతిని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సోమవారం పాటిమీద గుంపు, కారేపల్లిలో నిర్వహించారు.

పెద్దగోపతిలో 'సేవ్ విలేజ్'

కొణిజర్ల, అక్టోబర్ 30: మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'సేవ్ విలేజ్' కార్యక్రమాన్ని మై ఛాయిస్ ఫౌండేషన్ సమన్వయకర్త భారతి నిర్వహించారు.

'ఇంటి ఓటర్ల' వివరాల సేకరణ

కూసుమంచి, అక్టోబర్ 30: 80 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేలా ఎన్నికల సంఘం ఈ సారి అవకాశం కల్పించింది. దీంతో మండలంలో 80 ఏళ్లు దాటిన వారు ఎంతమంది ఉన్నారో, వారి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలో అనే అంశాలను సెక్టోరియల్ అధికారి రత్నకుమారి సోమవారం పరిశీలించారు. ఇందులో భాగంగా బీఎల్‌వో ఆళ్లగడప వరలక్ష్మితో కూసుమంచిలో పర్యటించారు. ఓటరు జాబితా ప్రకారం 80 ఏళ్లు దాటిన వారి ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. వారి ఆరోగ్య వివరాల గురించి తెలుసుకున్నారు. కూసుమంచిలో మందా భద్రమ్మ, దేవులపల్లి శివరామయ్య, వీరవెల్లి తిరపమ్మలతోపాటు మరో 10 మంది ఇళ్లకు వెళ్లి ఓటు హక్కు వినియోగం గురించి వివరించారు.